# ధనవంతులు మరియు గర్విష్టులు

## Rich and the Proud

**వాక్యభాగము: యాకోబు 4:13-5:12.**

**ఎ. మాట ధ్యానము:**

1. 4:16. ‘‘అతిశయము’’ (‘boast’ NIV), (‘rejoice’.KJV); “kauche” అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థం “మహిమ” లేక “అతిశయము.” 9. వ. పాఠం ఎ. 5లో మాట ధ్యానము చూడుము. పౌలు దీనిని కొరింథీ పత్రికలలో “సాంకేతిక పదము”గా ఉపయోగించినాడు. ఈ మాట సాధారణ ఉపయోగముకంటె, ఎక్కువ అర్థవంతముగా ఉండునట్లు నిర్మించాడు (1 కొరింథీ. 1:31).

2. 4:16. ‘‘డంబములు’’ (‘brag’ NIV), (‘boastings’ KJV), “alazoneia” అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. ఇది డంబములను సూచిస్తుంది; కాబట్టి, “గర్వమును ప్రదర్శించుట, లేక అతిశయించుట.” (RSV, vauntings అను మాటను ఉపయోగించినది. 1 యోహాను 2:16)

3. 4:16. ఈ విధమైనటువంటి “kauche” (అతిశయం) చెడ్డది. చెడు “poneros” నుండి తర్జుమా చేయబడినది. ఇది శ్రమ, బాధ, దుఃఖము నకు కారణమైన చెడును సూచిస్తుంది.

4. 5:8. “మీ హృదయములను స్థిరపరచుకొనుడి” (‘stand firm’ NIV), and (‘stablish your hearts’ KJV); “sterizo tas kardia” అను గ్రీకు పద సముదాయము నుండి తర్జుమా చేయబడినది. “sterizo” అనగా “నాటు,” “త్వరపెట్టు,” “ఏర్పాటు చేయు,” మరియు “స్థిరపరచు” అని అర్థం “kardia” అనగా ఈ సందర్భములో, మానవుల తెలివి, ఉద్రేకము అను రెండు విషయాలతో పాటు, మానసిక, నైతిక క్రియలను సూచిస్తుంది.

5. 5:9. “సణుగుట” (‘grudge’ KJV), మరియు (‘grumble’ NIV); “stenazo” నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థం లోపల నుండి “దుఃఖపడు.” అది విచారము యొక్క చెప్పుకొనలేని అనుభూతి (మార్కు 7:34 చూడు). KJV లో “sighed” (“నిట్టూర్చు”) అని తర్జుమా చేయబడి నది. (హెబ్రీ. 13:17 కూడ చూడు, అక్కడ “stenazo,” “grief” (KJV) ‘‘దుఃఖము’’ గా తర్జుమా చేయబడినది; NIV లో “burden” ‘‘భారము’’ అని తర్జుమా చేయబడినది).

6. 5:11. ‘‘జాలి’’ (‘pitiful’ KJV), మరియు (‘compassion’ NIV); “polusplanchnon” అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. ఇది రెండు మాటల పదము: “poles” అనగా ‘‘ఎక్కువ’’ మరియు “splanch- non” అనగా హృదయ వాత్సల్యము; కాబట్టి “పూర్తి జాలి”

7. 5:11. ‘‘కనికరము’’ (‘mercy’ NIV), మరియు (‘tender mercy' KJV); “oiktirmon” నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థం, ఇతరుల అసౌఖ్యం పట్ల దయకలిగి యుండుట (లూకా 6:36 చూడు).

8. 5:12 “ఒట్టు” (‘swear’), “omnuo” నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థం, ఒట్టు ద్వారా రూఢిపరచటం లేక కాదని చెప్పటం (మత్తయి 5:34; 26:74; మార్కు 6:23; లూకా 1:73 చూడు).

**బి. ఉపోద్ఘాతము:** యాకోబు పత్రికలోని అనేక ఇతర అంశములకు 4:7-12లోని ఆలోచనను ఉపయోగించవచ్చునని గత పాఠములోని ఉపోద్ఘాతములో సూచించబడి నది. వాస్తవానికి, క్రైస్తవుల దైనందిన అనుభవాలలో ఏదో ఒక సమయంలో మన అందరకు అది తగిన హెచ్చరికయై యున్నది. గత పాఠములో, వారి సహజ అవసరత కొరకు తృప్తిని ఎలా వెదకి కనుగొనవలెనను దానిని గూర్చి క్రీస్తు బోధలను అన్వయించు కొనుటలో తప్పిపోయిన క్రైస్తవులకు అది అన్వయించబడినది. విషయమేమంటె, ముందు లేఖనాల యొక్క సందర్భం లేకుండ, ఈ వాక్య భాగం లేక ఉద్దేశాన్ని అను సరించి, చదివి అర్థం చేసికొనగలిగిన లేఖన భాగాలు ఉన్నాయి. పత్రిక వ్రాయుట కొరకు గ్రంథకర్త యొక్క లక్ష్యమునకు సహకరించుటకు లేఖనాలన్నింటిని అవెలా పని చేస్తున్నాయి అన్న సందర్భములో చదవాలి. అయినప్పటికి, ఆలోచన “ఒంటరిగా నిలవాలి” పత్రిక యొక్క సందర్భం లేకుండ అది అర్థం చేసికొనబడవలెను. ఉదాహరణకు, 4:11, 12లోని లేఖనభాగం సంఘ సహవాసమును గూర్చి చర్చించుటలో ‘‘ఒంటరిగా నిలిచిన’’ ఆలోచనగా అర్థం చేసికొనబడవలెను. అయినప్పటికి, 4:1-3లో యాకోబు ఏమి పరిచయం చేశాడో దానిని దగ్గరగా చూపించుటకు ఈ పత్రికలో అది ఉపయోగింపబడినట్లు కనిపిస్తుంది.

ఈ పాఠములోని వాక్యభాగము ‘‘ఒంటిగా నిలుచు’’ ఆలోచనలు అని ఎంచబడిన నాలుగు ప్రత్యేక ఆలోచనలను కలిగి ఉన్నది. అవి ఇంకా, సంఘములకు ఈ పత్రిక వ్రాయుటలో యాకోబు ఉద్దేశమునకు సహకరిస్తున్నాయి. లేకపోయినట్లయితే, ఈ నాలుగు లేఖన భాగములను, ‘‘మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారు’’ యాకోబు 4:14 అను సందర్భములో మాత్రమే చదువవలసి ఉంటుంది. యాకోబులోని ఆలోచనలన్నీ ‘‘నిత్యసబంధము’’గల సూత్రములను కలిగి ఉన్నాయి; కాబట్టి, యాకోబు కొరకు పరిశుద్ధాత్మకు ఈ బోధల నిచ్చిన

యేసు మనసులో మనమున్నాము. ఈ పాఠము కొరకైన ఈ వాక్యభాగములో ఆయన ఈ క్రింది సంగతులు సంబోధించినాడు.

1. 4:13-17. వారేమి చేయాలనుకొన్నారో దానిని గూర్చి డంబముగా అతిశయించు ప్రజలు
2. 5:1-6. "ఇదిగో ధనవంతులారా"
3. 5:7-11. "సహించినవారు ధన్యులు"
4. 5:12. "ఒట్టు పెట్టుకొనక".

**సి. వాక్యభాగమును చదువుట:**

**1. యాకోబు 4:13-17.** యాకోబు దీనిని మరియు "ఇప్పుడు వినుడి" (now listen) (ఈ మాట ఇంగ్లీషులో ఉంది తెలుగులో లేదు), అని తరువాత ఆలోచనను పరిచయం చేశాడు. దీనికి గ్రీకు మాటలు "ag'ch" - "రండి" మరియు "nun" "వెంటనే." వారు ఎవరిని సంబోధిస్తున్నారో వారి కంటె వీరికి వాస్తవమును గూర్చిన సమాచారం అధికముగా తెలుసని ఆలోచించు ప్రజల ద్వారా ఈ వాక్య భాగము ఉపయోగించబడినది. "సహోదరులారా మీరెలా మాట్లాడుతున్నారో అలా వినండి. మీరేమి చేయాలని కలగంటున్నారో దానిని గూర్చి మీరు డంబముగా అతిశయించునప్పుడు మీరు సమయము మరియు లోక సంఘటనల యొక్క ఆధీనములో ఉన్నట్లుగా ధ్వనిస్తున్నారు," పదమూడవ వచనము యొక్క దండాన్వయము (అర్థం, టీక) అలా ఉండి ఉండవచ్చును.

ప్రణాళికలను రచించు సామర్థ్యముగల మనస్సులను దేవుడు మానవాళికి ఇచ్చాడు. మనము ఊహా శక్తితో నింపబడి ఉన్నాము; కాబట్టి, మన ప్రణాళిక యొక్క ప్రారంభములోనే, ముగింపును చూడగలము. మనకు ఎన్నుకొనే అధికారము ఇవ్వబడినది; కాబట్టి, ధనము సమకూర్చుకొను ప్రణాళికలను మనమెన్నుకొనగలము. మనము ఎప్పుడు, ఎక్కడ మన యోచన (project) ను నిర్వహించాలో ఎన్నుకొనగలము. ఈ సామర్థ్యాలన్నీ మానవజాతికి దేవుని ద్వారా ఇవ్వబడినవి. దేవుడు మనలను "ఎందుకు, ఎలా" సృజించెను అను ధ్వజము క్రింద మన గురించిన సమస్తము సరిగా అర్థంచేసికొనబడవచ్చును. కాబట్టి, మన సామర్థ్యాలు, సమకూర్పులు ఎలా ఉపయోగించాలో దానిని గూర్చిన సరైన వైఖరి; "ప్రభువు చిత్తమయితే," అది ఇదీ చేద్దామని ఉండాలి.

క్రీస్తు స్వరూపములోనికి మనం మారుటకు దేవుడు మనలను సృజించాడు (రోమా 8:28-30). ఆయన మనలను తన సొంత స్వరూపములో సృజించాడు, అయితే రెండు ప్రత్యేక భాగాలుగా సృజించాడు (ఆది. 1:26; 2:7; యాకోబు 3:9). ఒకభాగము మన ఆత్మ అని పిలువబడుతుంది, అది మన మనస్సులు, హృదయములు మరియు మన మనస్సాక్షులను కలిగి ఉంది. అది దేవుని దగ్గర నుండి వచ్చినది. (హెబ్రీ. 12:9). మన ఆత్మ దేవుని పోలికలో రూపించబడినది (యాకోబు 3:9). మన ఆత్మలు, మన ప్రస్తుత "మనములు" తిరిగి దేవుని దగ్గరకు వెళతాయి (ప్రసంగి. 12:7). రెండవ భాగము మన మెదడులను కలిగియున్న మన శరీరాలు. మన మొదడులు మన ఆత్మలకు నివాసము. మన శరీరాలు రెండు రకాలుగా సృష్టింపబడినవి అవి పురుషులు, స్త్రీలు (ఆది. 1:27; 2 కొరింథీ. 6:18). దేవుడు ఆదామును సృజింపక మునుపు, ఆదాము శరీర నిర్మాణమునకు అనుగుణ్యమైన విశ్వమును సృజించాడు (ఆది. 1:1-26). ఆయన సూర్యుని చుట్టూ భూమికి ఒక కక్ష్యను ఏర్పాటుచేశాడు; తత్ఫలి తముగా, మానవజాతికి కాలము ఒక భాగమయింది. విశ్వాసులైన క్రైస్తవులు, మన "లోక దృక్పథము"లో పై వాటన్నింటితో మన దైనందిన జీవితాలు జీవించాలి.

మానవజాతి ఒక్క అణువును కూడ రూపించలేదు, సృష్టింపను లేదు. దేవుడు సృజించిన మరియు రూపొందిచిన విద్యార్థులు, విజ్ఞాన శాస్త్ర క్షేత్రములో, గొప్ప అడుగులు వేస్తున్నారు. ఈ అవగాహన యందు ప్రవీణులైన ప్రజలు, జ్ఞానులైన స్త్రీ, పురుషులుగా గుర్తింపబడ్డారు. వారు అలాంటి వారు అయినప్పటికి ఇది దేవుడు సృజించిన దానిని గూర్చిన జ్ఞానము. కొరింథీ సంఘములకు అపొస్తలుడైన పౌలు వ్రాసిన తన పత్రికలో మాట్లాడిన పై నుండి వచ్చిన దేవుని జ్ఞానము కాదిది (1 కొరింథీ. 2:11; 3:19; యాకోబు 3:17, 18). వారి సొంత జ్ఞానము ద్వారా ప్రజలు దేవుని ఎరుగలేరు (1 కొరింథీ. 1:21).

"లోక దృక్పథం" అనేది సామాజిక శాస్త్రములో ఉపయోగించబడిన ఒక పదము. అది జీవితమును గూర్చి సాధారణముగా సంభాషించు సందర్భములో వాడబడినది. పరిపక్వత చెందని ప్రజలందరూ "లోక దృక్పథము"ను కలిగియుంటారు. వారి జీవితాలను ఎలా ఏర్పాటుచేసికొని, ఎలా చూస్తున్నారు అను దానిపై దాని ప్రభావమును వారు ఎరుగకనే కలిగి యుండవచ్చును. "మీ జీవమేపాటిది?" అను యాకోబు ప్రశ్నకు వారి వ్యక్తిగత జవాబులో, వారి లోక దృక్పథం గొప్ప పాత్రను పోషిస్తుంది. ఏదో ఒక సమయములో ప్రజలందరూ ఈ ప్రశ్నపై పర్యాలోచన చేస్తారు. యేసుక్రీస్తు ఎవరో తెలియని ప్రజల ద్వారా, కొంతమంది ప్రజల యొక్క లోక దృక్పథం అభివృద్ధి చెందు తుంది. తత్ఫలితముగా, యాకోబు ప్రశ్నకు వారి యొద్ద జవాబు లేదు (యోహాను 14:5-12). యేసు, దేవుని మరియు జీవితమును బయలుపరిచాడు, ఆయన మన ఆత్మల యొక్క జీవితాన్ని గురించి మాట్లాడాడు కాని మన శరీరములను గురించి కాదు (యాకోబు 2:26).

వారి లోక దృక్పథ ధర్మం కొరకు, సరైన ఆత్మీయ దృక్పథం లేని కొందరుక్రైస్తవులను యాకోబు సంబోధిస్తున్నాడు. వారు "భక్తిని" అభ్యసించటం లేదు. భక్తి అనగా క్రైస్తవులు అన్ని సమయములలో దేవుని సన్నిధిని ఎరిగియుండాలి మరియు ఏది ఆయనను సంతోషపెడుతుందో దాని కొరకు మనం చూస్తూఉండాలి (యాకోబు 1:20). "ధన సంపాదన" అంశమునకు పౌలు భక్తిని ఉపయోగించాడు 1 తిమోతి 6:5-10 దయచేసి చూడండి. మొదటి రెండు ఆలోచనలకు ఇది మంచి

వ్యాఖ్యానము. యాకోబు పత్రిక యొక్క గ్రహీతలకు పై విషయములన్నియు బోధింపబడినవి. అందుకే యాకోబు, "వ్యాపారము చేసి లాభము సంపాదింతము రండని చెప్పుకొనువారలారా" అను వాక్య ముతో సంభాషణను ప్రారంభించాడు. వారి విశ్వాసము మృతమైనది (2:17). "ప్రభువు చిత్తమయితే" అని కొందరు ఎంత మాత్రమును ప్రార్థించటం లేదు.

"కాబట్టి మేలైనది చేయనెరిగియు అలాగు చేయనివానికి పాపము కలుగును" 4:17 అని యాకోబు హెచ్చరించాడు. మరో విధముగా, మన మనస్సాక్షిని ఉల్లంఘించి నప్పుడు, మన విశ్వాసమును ఉల్లంఘించిన వారమవుతాము; కాబట్టి, మనం పాపం చేస్తాము (రోమా 2:15; 14:23). తమ సొంత మంచి చెడుల జాబితాను ఉల్లంఘించిన పాపులు మారుమనస్సు పొందకపోయి నట్లయితే, వారు తప్పనిసరిగా నరకానికి వెళతారు. వారి విశ్వాసము నుండి క్రియలను ఉత్పత్తి చేయని క్రైస్తవులు, మృత విశ్వాసం కలిగి ఉంటారు. వారి విశ్వాసము "నీతిగా ఎంచబడదు," (యాకోబు 2:22,23). ఇప్పుడు వారు దేవునితో సమాధానము కలిగిలేరు, మరియు వారి ఆత్మలు దేవుని దగ్గరకు తిరిగి వెళ్లినప్పుడు, వారు దేవునితో ఉండుటకు అనుమతింపబడరు (రోమా 5:1; యాకోబు 2:12, 13).

ఆదాము, హవ్వలు దేవునితో నిబంధన మీరిన తరువాత, వారు దేవుని సము ఖము నుండి మరియు జీవవృక్షము నుండి బయటకు తోలివేయబడినారు (ఆది. 2:9, 16, 17; 3:24). అపొస్తలుడైన పౌలు, 1 కొరింథీ. 15:22లో, అప్పటి నుండి ఇప్పటి వరకు ఉన్న మానవ జాతి యొక్క స్థితిని "ఆదామునందు అందరూ ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తు నందు అందరూ బ్రతికింపబడుదురు" అని సంక్షిప్తముగా వివరించాడు. యేసు సిలువ ద్వారా దేవుని కృప, "క్రీస్తునందు"న్న ఆత్మలకు జీవమును అనుగ్రహిస్తుంది. దేవునితో సహవాసమే జీవము (కొలొస్స. 3:3). అయిన ప్పటికి, మన "ఆత్మ జీవితములు," "మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే" (4:14) అను ధ్వజము క్రింద జీవించాలి. పరిశుద్ధాత్మ యొక్క ప్రసన్నత "మన స్వాస్థ్యమునకు సంచకరువు" (ఎఫెసీ. 1:13, 14). మనలో ప్రతి ఒక్కరు మన గుడారమయిన ఈ దేహమును విడిచిపెట్టి"నప్పుడు, క్రీస్తు ఆత్మ మనలో నివసించినట్లయితే, యేసు మహిమ గల శరీరము యొక్క స్వరూపములో మన దేహములుజీవింప జేయబడతాయి ( రోమా 8:10, 11; 2 పేతురు 1:13, 14; 1 యోహాను 3:2, 3 చూడండి). పరీక్షింపబడిన విశ్వాసము కలిగి యున్న క్రైస్తవుని యొక్క అతిశయం ఇది. క్రీస్తు తిరిగివచ్చినప్పుడు ఇది మన అతిశయ ముగా ఉంటుంది (1 కొరింథీ. 1:31; 2 కొరింథీ. 2:14) భక్తి లోపించిన ఇతర అతిశయ మంతా చెడ్డది (1 తిమోతి 3:14-16).

క్రిందివ్వబడినవి ఆలోచించవలసిన ప్రశ్నలు:

ఎ. యాకోబు పరిచయం చేసిన ఈ లేఖన భాగమును ఏ విధముగా అర్థం చేసికొన వచ్చును?

బి. మనమనుకొన్నది చేయుటను గూర్చి డంబముతో అతిశయించుటలో తప్పే ముంది?

సి. "మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే," అను యాకోబు ప్రకటనకు సంబంధించి క్రైస్తవుల జీవితమును వివరింపుము.

డి. ఒక యోచన (project) కొరకు అతడు/ఆమె తమ ప్రణాళికను సిద్ధము చేసికొన్న ప్పుడు "ప్రభువు చిత్తమయితే" అను దానిని జతచేయని వ్యక్తిని గూర్చి ఏమి తెలియజేయబడినది?

ఇ. "ఆదామునందు"న్న మానవ జాతి మంచి చెడుల తెలివిని పొందుట మరియు మనస్సాక్షి పనిచేయుటను గూర్చి యాకోబు 4:17ను వివరించుము.

**2. యాకోబు 5:1-6. "ఇదిగో ధనవంతులారా"**

యాకోబు పైన చెప్పిన వాటి మాదిరిగానే ఈ లేఖనాలను పరిచయం చేయుట వలన, అతడు సంఘ సభ్యులను సంబోధిస్తున్నాడని సూచిస్తున్నాడు. పైన చెప్పబడిన లేఖనం క్రైస్తవులను సంబోధిస్తుందని ఇది మనకు నమ్మకం కలిగిస్తుంది. "ప్రభువు చిత్తమయితే, ఇది అది చేతము" అను వాక్యము వారు క్రైస్తవులని సూచిస్తుంది."ధనవంతుల" యొక్క పాత్ర యాకోబుకు బహుగా అక్కర కలిగించింది. ఆయన ఈపత్రిక వ్రాసిన సమయములో సంఘములలో ఏమి జరుగుతుందో దానిని ఇది ప్రభావితం చేస్తుందని అతడు అర్థం చేసికొన్నాడు. దయచేసి క్రింది లేఖనములను ఆలోచించండి:

1:9-11. కొంతమంది ధనవంతులు దేవుని రాజ్యములోనికి మార్చబడి క్రీస్తుశరీర ములో అవయవాలుగా పనిచేస్తున్నారు. వారు "దీనులైన" వారి సహోదరులతో సహ వాసము కలిగియుండు టకు యేసు ప్రభుత్వమునకు తమ్మునుతాము లోబరచు కొన్నారు.

2:1-4. కొంతమంది ధనవంతులు సంఘ సభలకు హాజరయినారు.

1:9-11లో యాకోబు చెప్పిన ప్రజలు వీరే అయి ఉంటారు. ఈ భాగములోసమస్య "దీనులైన" సహోదరులది, తప్పనిసరిగా ధనవంతులదై ఉండదు. బహుశా, 2:6-7లోని "ధనవంతులు," ఈ ధనవంతులైయున్నట్లయితే, అప్పుడు సమస్య రెండు పక్షాలది అవుతుంది.

2:5. దేవుడు ప్రజలందరి కొరకు తన ప్రేమను బయలుపరిచినాడు కాని "విశ్వాస ములో ధనవంతులకు" మరియు ఆయనను ప్రేమించుట నేర్చుకొనిన వారికి బహుమతి ఇచ్చుటకు ఆయన ప్రణాళిక కలిగియున్నాడు.

2:14-16. "ధనవంతులు" అనేది సాపేక్షమైన మాట అవుటవలన, సహోదరి, సహోదరుడు ఆ పూటకు ఆహారము, వస్త్రములు లేక ఉన్నవారి కంటె, అవి కలిగిన వారిని "ధనవంతులని" సూచించియుండవచ్చును.

**"ధనవంతులుగా ఉండుటలో తప్పేమిటి?"** అని మనం అడుగవచ్చును. క్రింది లేఖనములో యాకోబు ఈ ప్రశ్నకు జవాబిచ్చినాడు.

**5:1.** వారి సంపద భవిష్యత్తులో వారికి సమస్యలు తెచ్చిపెడుతుందని అతడు బోధించినాడు. ఆయన తీర్పు దినమును సూచించాడా? అలాగయితే జవాబు, అవును అని! ఒక వేళ, అలాకాకపోయినట్లయితే, వారు మారుమనస్సు పొందాలి (లూకా 16:19-24). అతడు మాట్లాడిన దురవస్థ ఒకవేళ వారు మరణించక ముందే వారి వాకిట ఉంటుంది (అపో. కార్య. 8:18-24). యేసు ఒక యువ ధనవంతునితో నీ ఆస్థిని అమ్మి బీదలకిమ్మని చెప్పినాడు (మత్తయి 19:20-24). అతని సంపద అతనికి సమస్యను తెచ్చి పెడుతుంది.

ప్రతి ధనవంతునకు ఇది యేసు యొక్క ఆజ్ఞకాదు. కొంతమంది ధనవంతులు వారి సహజ అవసరతలను తృప్తిపరచుకొనుటకు వారి సంపదపై ఆధారపడలేదు, కాబట్టి, వారు వారి సంపదపై మంచి గృహనిర్వాహకులై యుండవచ్చును (1 తిమోతి 6:17-19). వారు అవసరతలో ఉన్న వారికి సహాయం చేయవచ్చును. అదే సమయములో పరలోకములో వారి స్వాస్థ్యమును కాపాడు కొనవచ్చును (లూకా 16:8-9). పౌలు కొలొస్సయులకు ఏమి చెప్పాడో దానిని గమనించమని యేసు ఆ యువ ధనవంతునికి చెప్పి యుండవచ్చును. అది "విగ్రహారాధనయైన ధనాపేక్ష" కొలొస్స. 3:5. మన సహజ అవసరతల తృప్తికొరకు దేనియందు లేక ఎవరియందు మనం విశ్వాస ముంచు తామో వారే మన దేవతలు లేక దేవుడు అవుతారు.

**5:2, 3.** దేవునికి సంబంధించిన భౌతిక ప్రపంచమును అర్థం చేసికొనని ధనవంతుల యొక్క వివరణ ఇది. ఆయన దానిని మన శరీరముల కొరకు సృష్టించాడు. మన శరీరములు మన ఆత్మల కొరకు సృష్టింపబడినవి. మన ఆత్మలు ఇప్పుడు మనం ఏమైయున్నామో అలా ఉన్నవి. మన సొంత స్వాస్థ్యములు పరలోకములో మన కొరకు ఎదురు చూస్తున్నవి (లూకా 16:10-13). భౌతిక విషయాలలో మంచి గృహనిర్వాకులైన దేవుని పిల్లల కొరకు యేసు ఒక స్థలమును సిద్ధపరచినాడు (యోహాను 14:1-4).

**5:4-6.** సంపదను నిధిగా ఆలోచించే వారికి అది సమస్య అవుతుంది; అయితే, మరొక సమస్య ఉంది. ధనవంతులు ఇతరులను కూలికి పెట్టుకొంటారు. ఈ వాక్య భాగములో యాకోబు కూలి చెల్లించవలసిన అవసరతను వ్యక్తీకరించాడు. ఈ కూలికి సంబంధించిన పొద్దులు, ధనవంతుల భోజనపు బల్ల నుండి పెద్దగా, స్పష్టముగా దేవునితో మాట్లాడుతాయి. పేతురు మంచివారు, సాత్వికులు మరియు ముష్కరులైన యజమానులను గూర్చి వ్రాశాడు (1 పేతురు 2:18). ముష్కరులైన యజయానుల పొద్దుల పుస్తకం, ధనవంతులైన అతని, ఆమెను అనుసరించి రావచ్చును (1 తిమోతి 5:24, 25).

**క్రిందివ్వబడినవి ఆలోచించవలసిన ప్రశ్నలు:**

ఎ. ఈ వాక్య భాగములో యాకోబు ఇంకా సంఘ సభ్యులను సంబోధిస్తున్నాడని నీవను కొంటున్నావా? నీ జవాబు "కాదు" అయినట్లయితే, క్రైస్తవులకు వ్రాసిన ఈ పత్రికలో ఈ కఠినమైన సంభాషణను ఎందుకు జొప్పించాడు? "ఈ పత్రికలో ఈ పరిచ్ఛేదము ఎలా పనిచేస్తుంది?'' పత్రిక యొక్క ప్రధాన ఉద్దేశమును పొడగించుటకు ఇదెలా సహాయపడుతుంది?

బి. ధనవంతులు అనేది సాపేక్ష పదము, అయితే ఈ లేఖన భాగములో అతడు "ధనవంతులు" గా చూపించిన ప్రజలను మనమర్థం చేసికొనుటకు యాకోబు సహకరిస్తున్నాడు. ఈ పదములను ఉపయోగిస్తుండగా, వారి ధన సంపద యొక్క స్థితిని గూర్చి; ఇతరుల మీద వారి అధికారమును, వారి కొరకు వారి లక్ష్యాలను వివరించుటకు దయచేసి ప్రయత్నించుము.

సి. వారి మరణం వరకు ధనమును కూడబెట్టిన క్రైస్తవులు, దేవుని రాజ్యమును స్వతం త్రించుకొని, జీవ కిరీటమును పొందుదురన్న నిరీక్షణ కలిగి ఉంటారని నీవను కొనుచున్నావా? (మత్తయి 19:23, 24; 1 తిమోతి 6:17-19 చూడుము).

డి. యేసు యొక్క గృహనిర్వాహకత్వపు సూత్రముతో, సంపదను కూర్చుకొనుట ఎలా పొసగదు? (లూకా 16:10-12 చూడుము).

ఇ. మంచి గృహనిర్వాహకులు, ధనవంతులు అయిన స్త్రీ, పురుషుల ప్రవర్తనకు, తమ నిధికి సంపదను సమకూర్చుకొను వ్యక్తుల ప్రవర్తనకు మధ్య వ్యత్యాసమేమిటి?

ఎఫ్. ధనం కూడబెట్టుకొనిన ధనవంతుని యొక్క దురవస్థ ఎప్పుడు ప్రారంభమవుతుందని యాకోబు సూచించాడు?

జి. ఈ లేఖన భాగములో యాకోబు జతచేసిన ధనవంతులు కాని ప్రజలను గూర్చి వివరించుము.

**3. యాకోబు 5:7-11. "సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి."**

యాకోబు ఒకవేళ, ఈ లేఖన భాగముతో తన పత్రికను ముగించుట ప్రారంభించి యుండ వచ్చును. "మెడవంచని" క్రైస్తవులను మారుమనస్సు పొందండని పిలుచుట నుండి అతని స్వరము "సహోదరులా, ఓపిక కలిగి యుండుడి"గా మారినది. మరొక ప్రక్కన, పై వాక్యభాగములో చెప్పబడిన "ధనవంతుల" నుండి తన పత్రికను తక్కువ వేతనం పొందువారి సేవకులపై తిరిగి కేంద్రీకరించ

వచ్చును. వీరిలో కొందరు సేవకులు యాకోబు ప్రోత్సాపరచాలనుకొన్న క్రైస్తవులై యుండవచ్చును. నిరాధరణకు గురైన క్రైస్తవ సేవకులను వారి కఠిన ప్రవర్తనను సహించమని పేతురు ప్రోత్సాహిస్తు న్నాడు; "ఎవడైనను అన్యాయముగా శ్రమ పొందుచు, దేవుని గూర్చిన మనస్సాక్షి కలిగి, దుఃఖము సహించిన యెడల అది హితమగును" 1పేతురు 2:19. భక్తంటే ఇది. ఇది విశ్వాస పరీక్ష అభ్యాసము. క్రైస్తవులు క్రీస్తు కొరకు పని చేస్తారు (1 కొరింథీ. 7:22). దేవుని నీతికి మన మందరము బానిసలము (రోమా 6:19-22).

ఈ పుస్తకములో 2. వ. భాగమైన తరువాతి ధ్యానము, పేతురు పత్రికల ధ్యానము. ఈ లేఖన భాగములో యాకోబు సంబోధించిన సంగతితో అతడెలా తన మెదటి పత్రికను ప్రారంభించి నాడో గమనించుము. ఈ పుస్తకముపై వ్యాఖ్యానము కొరకు దయ చేసి 1 పేతురు 1:3-9 వరకు చదవండి. యాకోబు, పేతురు ద్వారా వ్రాయబడిన పత్రికలు: ఈ గ్రంథకర్తలు ఇలాంటి విషయాలు వ్రాస్తే "క్రైస్తవులు" వీటిని ఇలా భాషాంతరము చేశారేమిటని అన్యులు ఆశ్చర్యపోయేలా మనము; "మొదటి ప్రాముఖ్య ముగా, మనం కూడుకొనుటకు సౌకర్యవంతమైన, అందమైన భవనం ఒకటి కట్టుకోవాలి; లేకపోతే, ప్రజలు మనతో కలిసిరారని," తరువాత అతి ప్రాముఖ్యమైనది, "మనకు మెత్తగా హాయిగా ఉండే కుర్చీలు, బహుశా వాతావరణమును సమముగా ఉంచే యంత్రాలు మనం కలిగి ఉండాలని" అనుకొంటాము. (వాక్యమునకు విరుద్ధమైన మన ఈ పద్ధతులు చూచి అన్యులు నిజంగా ఆశ్చర్యపోతారు). ప్రశ్నేమిటంటే, మనం పరలోకానికి పోవాలని ఆలోచిస్తున్నామా లేక పరలోకాన్ని భూమిమీద ఏర్పాటు చేయాలనుకొంటున్నామా?

అన్యజనులలో నుండి దేవునికి కుమారులు, కుమార్తెలుగా అభివృద్ధి చెందుట కొరకు మన మొదటి ప్రాముఖ్యం, సిలువ సువార్త (1 కొరింథీ.15:3-5). మొదట సువార్త వినాలి మరియు మానవజాతి కొరకైన దేవుని ప్రణాళికలో విశ్వాసము పుట్టించుటకు సువార్తను మరియు "క్రీస్తునందు" ఆయన కృపను అర్థం చేసికొనవలెను, అప్పుడు ప్రణాళిక కొనసాగుతుంది. మారుమనస్సు: క్రొత్త నిబంధన నంగీకరించుటలో మారు మనస్సు కలిసి ఉంటుంది, ఈ నిబంధన యందు విశ్వాసము కలిగిన వారి మనస్సులో ఇది జరగాలి. క్రొత్త జన్మ యొక్క చివరి దశ బాప్తిస్మము ద్వారా విధేయత చూపుట. మొదటి ప్రాముఖ్యత యొక్క తరువాత విషయం విశ్వాసపరీక్షలోని సంతోషము. ఎందుకు? ఎందుకంటె, దేవుని పిల్లలు ఇలాగే అభివృద్ధి చెందుతారు. తలిదండ్రులు పిల్లలతో మేము మిమ్ములను ప్రేమిస్తున్నామని చెప్పినట్లుగా "సులభ మార్గాలేమి" లేవు (హెబ్రీ. 12:4-14). "మేము మిమ్ములను ప్రేమిస్తున్నాము కాబట్టి, మిమ్మును క్రమశిక్షణలో పెడుతున్నాము" అనేది ప్రియమైన తలిదండ్రులు పిల్లలను అదుపులో ఉంచు పద్ధతి.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందు నట్లు ఆయనను అనుగ్రహించెను" యోహాను 3:16. కుమారుడు తన స్వంతరక్తము ద్వారా తండ్రి కొరకు సంఘము లను కొన్నానను సందేశమును పంపించినాడు. "నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నా నా విధములైన శోధనలలో పడునపుడు, అది మహానందమని యెంచు కొనుడి. మీరు సంపూర్ణులును, అనునాంగులును, ఏ విషయములోనైనను కొందువలేని వారునై యుండునట్లు ఓర్పుతన క్రియను కొనసాగింపనీయుడి" యాకోబు 1:2-4, అని చెబుతూ, క్రొత్త నిబంధన గ్రంథకర్తలకు పరిశుద్ధాత్మ ద్వారా ఆయన తన సందేశమును పంపించినాడు.

యాకోబు తన పత్రికను ముగించుటకు సిద్ధపడినట్లుంది, ఎందుకంటె, అతడు ఎక్కడ ప్రారంభించినాడో అక్కడికి తిరిగి వచ్చాడు. అతని పత్రిక "ఓర్పు యొక్క క్రియ"ను గూర్చి ప్రారంభించినది. క్రీస్తునందు దేవుని పనిగా అదే ప్రణాళిక ఉన్నది. అయినప్ప టికి, ఓర్పు యొక్క క్రియ "లోపలి దానిని బయటకు తెచ్చు" పని. **"సహించినవారిని ధన్యులను కొనుచున్నాము గదా?** మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసి కొనియున్నారు." యాకోబు 5:11.

**క్రిందివ్వబడినవి ఆలోచించవలసిన ప్రశ్నలు:**

ఎ. 5:7-11లో యాకోబు తన పత్రిక ముగించుట ప్రారంభించి యుండవచ్చని మనమెందుకు ఆలోచిస్తున్నాము?

బి. "వ్యవసాయదారులను"గూర్చి కొందరు సంఘ సభ్యులకు తెలుసను సంగతిని అతడెలా ఉపయోగించినాడు?

సి. "సహించినవారిని ధన్యులనుకొనుచున్నాము గదా?" యాకోబు ఈ వివరణను ఎవరికి సంబం ధించి చెప్పాడు?

డి. "న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు!" ఈ వాక్య సముదాయమును యాకోబు ఎందుకు జొప్పించాడో వివరించుము.

**4. యాకోబు 5:12.** "నా సహోదరులారా, ముఖ్యమైన సంగతి ఏమనగా, ఆకాశముతోడని గాని, భూమితోడని గాని మరి దేనితోడనిగాని ఒట్టు పెట్టు కొనక, మీరు తీర్పు పాలు కాకుండునట్లు అవునంటే అవును, కాదంటే కాదు అని ఉండవలెను."

ఒట్టు "omnuo" నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థం, "ఒట్టు ద్వారా రూఢిపరచటం లేక కాదని చెప్పటం," Vines' Expository Dictionary of Biblical Words ప్రకారము పై

అర్థం చెప్పబడినది. క్రిందివ్వబడినది నా పుస్తకమైన “కొండమీద ప్రసంగము” మూడవ భాగము, నాలుగవ పాఠము నుండి తీసుకొనబడి నది. దీనిని నా వెబ్‌సైట్‌లో చూడవచ్చును. www.kingdomofchrist.info

*అబద్ధమాడటం అనేది గుణం యొక్క బలహీనత మరియు మన పాఠానికి వాక్య భాగమైన మత్తయి 5:37లో మనం చూస్తున్నట్లుగా “దుష్టుని” నుండి అబద్ధము ప్రభావం చేయబడుతుంది. యాకోబు ఇదే అంశానికి సంబంధించి మాట్లాడుతున్నాడు. “అవును” లేక “కాదు” అనే వాటిని మించింది మనల్ని ఖండిస్తుందని అతడు మనల్ని హెచ్చరించాడు (యాకోబు 5:12). అలాగే అతడు అన్నాడు, “అవునంటే అవును కాదంటే కాదు అని ఉండవలెను,” అంటే జవాబు “అవును” అయితే, జవాబు సరైన దేనని ఎవరినీ ఒప్పించటానికి మరింత చెప్పాల్సిన అవసరం ఉండదు. “కాదు” అనే దానికి కూడ అదే విషయం వర్తిస్తుంది. మనం చెప్పేదాని విషయమై మన స్వంత బలముతోడని ఒట్టు పెట్టుకోవాల్సిన అవసరం క్రైస్తవులకు లేదు. ఎందుకంటే, చాలాసార్లు మనలో నుండి బయటకు ఏం రాగలదో దానిని నిశ్చయించగల శక్తి మనకు లేదు; కాబట్టి మన తరపున ఒక వాగ్దానం నెరవేర్చ బడటానికి ఆయన తోడని మనం ఒట్టు పెట్టుకొనలేము. ఆయన చిత్తానికి మనలను మనం తగ్గించు కొని అప్పగించు కోగలము మరియు ఆయన తన చిత్తానుసారముగా మనకు సహాయం చేస్తాడు (యాకోబు 4:13-17). మన స్వభావము యొక్క మంచి చెడులను, వికారం మరియు అందమైన వాటిని అనగా ఒకని నిజ స్వభావాన్ని తగ్గింపు స్వభావంగల వ్యక్తి అర్థం చేసికొంటాడు.*

*మన అనుకూలమైన “అవును” లేక ప్రతికూలమైన “కాదు” అనేది చెప్పగలిగినప్పటికిని, మనం తప్పు చేయుట కొక అవకాశం ఉంది. నిజానికి అవును అని గాని కాదు అని గాని చెప్పటం కంటే మించి మరింత వివరణ ఇవ్వటంలో ఎలాంటి ఉపయోగం లేదు. కొరింథీ సంఘాన్ని పౌలు దర్శిస్తా నని చేసిన వాగ్దానానికి అవును మరియు కాదు అనే వాటిని అన్వయించటాన్ని బట్టి అతనిపై నేరం మోపబడింది (2 కొరింథీ. 1:17). అతడు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించాడు, ఎందుకంటే వారు గుణానికి అపఖ్యాతి కలిగేలా చేస్తున్నారని అతడు గ్రహించాడు. అలాగే ఒక క్రైస్తవుని గుణాన్ని ప్రజలు గ్రహించే విధానం, ఆ వ్యక్తికున్న శక్తితో దేవుని వాక్యాన్ని ప్రకటించటం మరియు బోధించటం అనే వాటిపై ప్రభావము చూపుతుందని అతడు గ్రహించాడు 2 కొరింథీ. 1:18-22*

*క్రైస్తవులందరూ నైతికతను కలిగి ఉండాలి. ఒక వ్యక్తి ఒకేసారి అవును కాదు అని చెప్పినట్లయితే, అతడు నీతి లేని శీలం కలవాడని అర్థం” **(తీసికొనిన భాగం అయిపోయినది).***

సంపూర్ణుడు, ఏ విషయములోను కొదువలేనివాడు అయిన వ్యక్తిని అభివృద్ధి పరచుటలో, ఈ లేఖనాన్ని “ఓర్పు యొక్క క్రియ”గా అర్థం చేసికొనవచ్చును. ద్విమనస్కులకు ఇది వ్యతిరేకముగా నిలుస్తుంది (యాకోబు 1:8). ఓర్పు యొక్క క్రియ దేవుని కుమారుని అభివృద్ధిపరచుట. “ఈ లేఖనము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను” (1 కొరింథీ. 2:7).